# న్యూ ఢిల్లీలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌తో

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం

## నంద్యాల జిల్లా పర్యటనకు పీఎం నరేంద్రమోడీనీ మరోమారు ఆహ్వానించిన సీఎం చంద్రబాబు





న్యూఢిల్లీ (ఎల్లో సింగం)
న్యూఢిల్లీలో సోమవారం సాయంత్రం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశమైయ్యారు. ఈ నెల 16 వ తేది గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నంద్యాల జిల్లా పర్యటన ఖరారు అయింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనీ కలుసుకునే ముందు రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ ఎంపీలు డాక్టర్ బైరెడ్డి శబరి, లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారత ప్రధాన మంత్రితో సమావేశమై మరో మారు నంద్యాల జిల్లా పర్యటనకు, శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం, నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభకు ఆహ్వానించి, ఇక్కడి ప్రజల ఆకాంక్షను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సీఎం చంద్రబాబు వివరించారని టీడీపీ వర్గాలు తెలిపాయి. రాయలసీమ సమస్యలు, నంద్యాల జిల్లా ప్రధాన సమస్యలు, శ్రీశైల దేవస్థానం భవిష్యత్ అభివృద్ధికి భారత ప్రధాన మంత్రి ద్వారా చేకూరే నిధులు, హామీలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించి, ప్రధానమంత్రికి విన్నపాలు అందజేశారు.

# యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ, (ఎల్లో సింగం)
యువతలో కళా నైపుణ్యం, జాతీయభావం పెంపొందించడంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు జరగనున్నాయని.. వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి యువజనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనోత్సవాలు జరగనున్నాయని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15-29 ఏళ్ల వయసు కలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి %-% కల్చరల్ అండ్ ఇన్నొవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పాయెట్రీ, డిక్లమేషన్, ఇన్నొవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు తెలిపారు. ఔత్సాహికులు https://short-url.org/1gYpz లింక్ ద్వారా ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవాలని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 నంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

# అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి



గుంటూరు, ఎల్లో సింగం)
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని, పర్యవేక్షణ కోసం విధులు కేటాయించిన వార్డ్ సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షణ చేసి, ఏమైనా లోపాలు గుర్తిస్తే నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పల్నాడు బస్టాండ్ సెంటర్లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహారం తీసుకునే వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యర్ధాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలి




గుంటూరు, ఎల్లో సింగం)
గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత దయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 28 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు.

# ఢిల్లీ ఎయిర్పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



ఢిల్లీ (ఎల్లో సింగం)
రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహచర ఎంపీలతో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సాదర స్వాగతం పలికారు.

# 17న ఐటిఐ ఐదో విడత కౌన్సిలింగ్

సీతంపేట అక్టోబర్ 13(ఎల్లోసింగం)
సీతంపేట ప్రభుత్వ ఐటిఐలో మిగిలిన సీట్లకు ఐదో విడతకౌన్సిలింగ్ ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం గోపాలకృష్ణసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాలుగవవిడత తర్వాత మిగిలి యున్న సీట్లకు ఐదవ విడతలో ప్రవేశానికిదరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆన్లైన్లో%ఱ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఈనెల 16 మధ్యాహ్నం2 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు అదే రోజు మధ్యాహ్నం 4గంటల లోపల తమ నమోదు యునిక్ నంబర్, అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో తమ దగ్గరలో గల ఏ ప్రభుత్వఐటిఐ నందైనా వెరిఫికేషన్ చేయించుకొని ఆమోదంచేయించుకోవాలన్నారు. అలా చేసిన వారి పేర్లు మాత్రమే మెరిట్ లిస్టులో నమోదు చేస్తామన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్ధులుమాత్రమే ఐటిఐలో ప్రవేశానికి అర్హులని గమనించాలన్నారు. సర్టిఫికేట్ వేరిఫికేషన్ చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్మిషన్ల కౌన్సిలింగ్కు 17నఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో సీతంపేటలోనిప్రభుత్వ ఐటిఐకు రావాలన్నారు. మరిన్నివివరాలకు 7569062449,9491134464 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తాం

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- 20 మందికి 22 లక్షల రూపాయల చెక్కులు అందజేత
- అనంతలో సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యం



అనంతపురంఎల్లో సింగం:-
అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 20 మందికి 22లక్షల 17వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత విస్తృతం అయ్యేలా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ లేదా ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేట్ ఆస్పత్రు ల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క అనంతపురం నియోజకవర్గంలోని ఇప్పటి వరకు మూడున్నర కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం 560 పడకలు మాత్రమే ఉందని...దీనిని 1200 పడకలకు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే డిపిఆర్ లు ప్రభుత్వానికి అందించినట్లు చెప్పారు. వైద్యం కోసం అనంతపురం నగరానికి తెలంగాణ ప్రాంతం నుంచి కూడా వస్తున్నారన్నారు.. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## శ్రీహరిపురం ఆర్ఆర్ కాలనీలో అన్నదానం



రాజాం ఎల్లో సింగం:-
వంగర మండలం శ్రీహరిపురం ఆర్ఆర్ కాలనీ లో కొండసురమ్మ తల్లి ఆలయం ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్ర మంనకు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీక రించారు.వంగర జడ్పీటీసీ కరణం రాధమ్మ సుదర్శన్ రావు మరియు గ్రామ సర్పంచ్ సత్యారావు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## చిల్లపేట - దుప్పాడ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అదితి గజపతి రాజు



విజయనగరం ఎల్లా సింగం న్యూస్
విజయనగరం మండలం చిల్లపేట గ్రామం నుండి దుప్పాడ గ్రామం వరకు రూ.1.90 కోట్ల అంచనా వ్యయంతో సుమారు మూడు కిలోమీటర్లు రహదారి (ఇందులో సగ బాగం సిసి రోడ్ మరియు మిగిలిన బాగం బిటి రోడ్) నిర్మాణమునకు ఈరోజు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పాలవలస యశస్వి పాల్గొన్నారు.



ఎల్లోసింగం కుప్పం
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ"చంద్రబాబు నాయుడు గారు పేద పిల్లలు బాగా చదువుకోవాలని ఉద్యేశంతో మెగా డీఎస్సీ 2025 ఏర్పాటు చేసినారు ఆ DSC లో మా గోనుగురు గ్రామానికి కొత్తగా 3 ముగ్గురు ఉపాధ్యాయులు వచ్చారు CBNకి మరియు విద్యాశాఖ మినిస్టర్ గౌ" లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు ...ఆ ఉపాధ్యాయులు మాజీ ఎంపీపీ చౌడప్ప స్కూల్ కమిటి స్కూల్ నందు ఘనంగా సన్మానం చేశారు మాజీ MPP చౌడప్ప మాట్లాడుతూ మా గోనుగూరు గ్రామనికి మీరు వచ్చింది చాలా సంతోషంగా ఉంది స్కూల్ కు విద్యార్థులు న్యాయం చెయ్యాలి మంచి విద్యాను అందించాలి అనీ హితువు పలికారు ఈ కార్యక్రమంలో మాజీ MPP చౌడప్ప, స్కూల్ Hm వెంకటారామప్ప, కామరాజు నాయక్ లక్ష్మిపతి ,సోమశేర్, ప్రేమ్ కుమర్ రవినాయక్ ,పవన్ ,కార్తిక్ , జయంత్ ,రమేష్ ,మరియు గ్రామస్తులు పాల్గోన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మద్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు.
మద్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మరియు మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు. కలెక్టర్ గుడ్లు వండుతున్నారా? అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు.
దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ఎస్ (URS) మరియు కేజీబీవీఎస్ (KGBVS) పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.
పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు.
విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు.
పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది



వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.
పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల ఉద్యోగల సాధన కమిటీ కి పూర్తి మద్దతు తెలిపిన భరత్ ఆదివాసీ పార్టీ నాయకులు



రంపచోడవరం అక్టోబర్ 13 (ఎల్లో సింగం ప్రతినిధి)
:అల్లూరిజిల్లా,(పాడేరు)రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం మండలం ఈ రోజు రంపచోడవరం ఐడిటిఏ శాంతి యుతంగా ధర్నా లో పాల్గొన్న షెడ్యూల్ట్ ప్రాంత ఉద్యోగాలు నియమాల చట్టం ప్రకటించి,ప్రత్యేక ఆదివాసీ డిఎస్సి ప్రకటించాలి జీవో నెంబర్:-3 1/70 చట్టం ఐటిడిఏ లో ఆదివాసీలకు 100% ఇవ్వడం అడివి హక్కుల చట్టం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాడేరులో జీవో నెంబర్:-3 లో కొత్త జీవో నెంబర్ పునర్ధిన చేస్తానని కూటమి ప్రభుం హామీ ఇచ్చారు కానీ జీవో:-3 ని పునర్ధిన చేయకముందే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వడం ఆదివాసీ లకు మోసం అనిమాట్లాడం జరిగింది రంపచోడవరం నియోజకవర్గం భారత్ ఆదివాసీ హక్కుల పార్టీ ఇంచార్జీ ఎమ్.అంజిరెడ్డి వై.రామవరం మండల అధ్యక్షులు కె.సత్యనారాయణ ఆడతీగల మండల అధ్యక్షులు ఎస్.అబ్బాయి రెడ్డి గంగవరం మండల ఎస్.బాబురావు మారేడుమిల్లి మండల అధ్యక్షులు కె.రాజ రెడ్డి దేవీపట్నం మండల అధ్యక్షులు చిహేచ్.విద్యా సాగర్ టి.శేషు కె.రామదాసు ము.శివ రెడ్డి ము.బాబీ అఖిల భారత్ రైతు కూలి సంఘం నాయకుడు వి.రమణ మరియు భారత్ ఆదివాసీ పార్టీ నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోగిలతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహర్దశ

**-హొళగుంద మండలానికి 164 ఉపాధ్యాయులు విధుల్లో చేరిక**
**-మెగా డీఎస్సీ ద్వారా నూతనంగా 14 మంది ఉపాధ్యాయులు గ్రామానికి రాక**
**-విద్యార్థినీ,విద్యార్థినీయుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు.**
**-కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కోగిలతోట గ్రామ ప్రజలు.**





హొళగుంద ఎల్లో సింగం

హొళగుంద మండల పరిధిలోని కోగిలతోట గ్రామానికి మెగా డీఎస్సీ ద్వారా 14 మంది టీచర్లు రావడం వలన గ్రామంలోని ప్రజలు ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు సోమవారం కోగిలతోట గ్రామానికి ఉపాధ్యాయులు రావడం తో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు మారుమూల గ్రామం కోగిల తోట అయినప్పటికీ ఇంత మంది ఉపాధ్యాయులు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సంతోషకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించి విద్యార్థినీ,విద్యార్థినీయులు తల్లిదండ్రుల సమక్షంలో నూతనంగా వచ్చిన 14 మంది ఉపాధ్యాయులను పూలు జల్లతో మేళా దోలాలతో పూర్వవీధుల గుండా వాయిద్యాల ఊరేగింపుతో కోగిలతోట గ్రామ బస్టాండ్ నుంచి ఉన్నత పాఠశాలకు ర్యాలీగా అంగరంగ వైభవంగా తీసుకురావడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలు, ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్లు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన వారికి అభినందనలు తెలుపుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి,బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, వారు కోరారు గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయుల లేకపోవడంతో విద్యార్థులు ఎక్కువగా ఉన్నందువలన విద్యార్థులకు చదువు కొరత ఏర్పడిందని, ఆ కొరతను కూటమి ప్రభుత్వం భర్తీ చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు విద్యార్థిని విద్యార్థినీయులను మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు తెలిపారు.

## గిగ్ వర్కర్లకు ఉపాధి మెరుగు - స్వయం ఆధారిత జీవన విధానానికి బలపడుతున్న గిగ్ ఎకనామీ..

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



నందిగామ ఎల్లో సింగం

నందిగామలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయ ఆవరణలో జరిగిన "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా గిగ్ వర్కర్లకు ఉపాధి మెరుగుపరచడంపై, గిగ్ ఎకనామీ ప్రాధాన్యతపై ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమి నేతల సమక్షంలో జీఎస్టీ సంస్కరణలు %-% గిగ్ వర్కర్ల అభివృద్ధి అనే అంశంపై జరిగిన కార్మిక శాఖ వర్కర్ బైక్ ర్యాలీకి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గిగ్ ఎకనామీ (గిగ్ ఎకానమీ) దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తున్నారని, జీఎస్టీ ద్వారా ఈ వర్గానికి మరింత పారదర్శకత, వ్యాపార ప్రోత్సాహం, ఆర్థిక సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వం అందించే పన్ను రాయితీలు, సబ్సిడీలు, రుణ సౌకర్యాలు, సోషల్ సెక్యూరిటీ లాంటి ప్రయోజనాలను వివరించారు. సాంకేతిక ఆధారిత ఉపాధి అవకాశాలు పెరగడంతో గిగ్ వర్క్ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతోందని, నందిగామ నియోజకవర్గంలో కూడా గిగ్ వర్కర్లకు తగిన మార్గదర్శకాలు, శిక్షణా కార్యక్రమాలు అందిస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,స్థానిక అధికారులు,కూటమి నాయకులు,వాణిజ్య పన్నుల శాఖ ప్రతినిధులు, కార్మిక శాఖ అధికారులు, గిగ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సభ ఏర్పాట్లపై మంత్రి నిమ్మల సమీక్ష









కర్నూల్, ఎల్లోసింగం)

ఈ నెల 16న కర్నూల్‌లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగబోయే "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీ నిమ్మల రామనాయుడు గారు ఈరోజు స్వయంగా పరిశీలించారు..కర్నూల్ చేరుకున్న మంత్రివర్యునికి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి, కార్యక్రమంపై వివరాలు వెల్లడించారు. తరువాత మంత్రి రామనాయుడు గారు సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. సభా వేదిక, భద్రతా చర్యలు, ప్రజా సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు, మంత్రులు బి.సి. జనార్ధన్ రెడ్డి, టీజీ. భరత్, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎంఎల్సీలు బిటి.నాయుడు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అలాగే వెంకటశివుడు యాదవ్, పూల నాగరాజు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, సంజీవ్ కుమార్, నాగేశ్వరరావు యాదవ్ సాంస్కృతి కవిభాగం అధ్యక్షుడు పిహనుమంతరావుచౌదరి,గార్లు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ ప్రకటించాలి


### - రంపచోడవరం ఐటీడీఏ పీఓ బి.స్మరణ్ రాజుకి వినతి



రంపచోడవరం అక్టోబర్ 13 (ఎల్లో సింగం ప్రతినిధి):

షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ప్రత్యేక ఆదివాసీ డిఎస్సి ప్రకటించాలని,ఆదివాసీ హక్కులు,చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.సర్మణ్ రాజ్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,డిఎల్ఓ రాష్ట్ర నాయకులు వంతు బాలకృష్ణ,మడి మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు...కంగాల శ్రీనివాస్,మడకం బంగారు బాబు,లోతా రామారావు,రాజ్ కుమార్,టి.పద్మ,మద్దేటి అంజిరెడ్డి,సిరిమల్లి రెడ్డి మాట్లాడుతూ... మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టీఏసీ) ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని,ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని,ఆదివాసీ ప్రాంతంలో ఉన్న 1/59,1/70చట్టం,పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం,2013 పోలవరం భూసేకరణ చట్టం మొదలైన హక్కులు,చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ముందుగా ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీగా రంపచోడవరం ఐటీడీఏ కు చేరుకొని ఐటీడీఏ ముందు నాలుగు గంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి ఐటిడిఏ ముట్టడి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జి.లోవ ప్రసాద్,రాజ్ కుమార్,రత్నాకర్, ఎం సూర్య కుమారి,సిహెచ్.శశి ప్రీతం,కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,కోసు లచ్చన్నదొర,కత్రం దాసు,ఎస్ బాబురావు,సిహెచ్.సన్యాసిరెడ్డి, సిహెచ్ విద్యాసాగర్,ఆదివాసీ నిరుద్యోగులు ప్రజా ప్రతినిధులు,మహిళలు,యువతీ యువకులు,ఆదివాసీ సంఘాల నాయకులు పెసా కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శులు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఐటిడిఎ గ్రీవెన్స్ కు 24 వినతులు



సీతంపేట ఎల్లోసింగం)

ప్రతిసోమవారం స్థానిక ఐటిడిలో నిర్వహించే( పజాసమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమాన్ని ఎపిఒ జి. చిన్నబాబు ఆధ్వర్యంలోని ర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి 24 మంది గిరిజన ప్రజలు హాజరై తమ వ్యక్తిగత సమస్యలపై వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఇఇ రమాదేవి, డిడిఅన్నదొర, డిప్యూట డిఇఒరామ్మోహనరావు, పిహెచ్ వెంకట గణేష్, ఉపాధిహామీ ఎపిడి శ్రీహరిరావు ఐటిడిఎ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం,పిఆర్డిఇ ,ఇతరఅధికారులుసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారు

**-పలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
**-నూతన ఉపాధ్యాయులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే**
**-విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
**-వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా లేదన్న దగ్గుపాటి**





అనంతపురం ఎల్లో సింగం :-
రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయులు ఇవాళ పాఠశాలలకు తొలిసారిగా వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం నగరంలోని పలు పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.
నగరంలోని పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలలకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా వెళ్లారు. వారిని పలకరిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. నూతన ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. నూతన యువ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సత్కరించారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఇప్పటివరకు ఒక్క డీఎస్సీ కూడా రాలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 2019 లోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి.. మాట తప్పారన్నారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కేవలం ఐదు నెలల్లోని ప్రక్రియను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు మాత్రమే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 మంది కొత్త పాఠశాలలకు వెళ్లారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 57 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చారన్నారు. ప్రస్తుతం వారిలో చాలా ఆనందం కనిపిస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని డీఎస్సీలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడింది తీసుకొచ్చారని.. 10 లక్షల ఉద్యోగాలు కూడ వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎంఈఓ వెంకటస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సింగరేణి ఎస్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ చేయూత

### సహ ఉద్యోగులుకు రూ.66,600 ఆర్థిక సహాయం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
పినపాక నియోజకవర్గం మణుగూరులో మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఘనమైన సంఘటన చోటుచేసుకుంది. సింగరేణి ఎస్. పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ కలసి, తమ సహచర ఉద్యోగుల కుటుంబాల పట్ల సానుభూతి చూపుతూ ఒక ఆత్మీయమైన ఉదాహరణ సృష్టించారు.ఇటీవల ఎం. రాజనర్సు, ఎం. విశ్వేశ్వరరావు ల తండ్రి మాటేటి నరసయ్య మరణించగా, బి. రమేష్ బాబు తల్లి, తండ్రి ఇద్దరూ కేవలం వారంరోజుల వ్యవధిలోనే కన్నుమూయడం కుటుంబాలకు తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ దుఃఖ సమయంలో “మేమున్నాం మీరు ఒంటరిగా లేరు” అనే ఆత్మీయతను తెలియజేస్తూ తోటి సెక్యూరిటీ గార్డ్స్ అందరూ స్వచ్ఛందంగా సహకరించారు.తమ తక్కువ వేతనాల మధ్యనుండే సాయం అయినా, వారి హృదయాల విశాలతను ప్రతిబింబించేలా మొత్తం రూ. 66,600 రూపాయలను సేకరించి అందజేశారు.
అందులో ఎం. రాజనర్సు కు రూ. 16,900,
ఎం. విశ్వేశ్వరరావు కు రూ. 16,900,
బి. రమేష్ బాబు కు రూ. 32,800 రూపాయలు అందించారు.
ఈ సంఘటన మానవతా విలువలను, సహోద్యోగుల పట్ల ఉన్న ప్రేమాభిమానాలను ప్రతిబింబిస్తూ, సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచింది.తమ సహచరుల కష్టసుఖాల్లో భాగస్వాములవ్వడం ద్వారా ఈ సెక్యూరిటీ గార్డ్స్ నిజమైన సామాజిక బంధం అంటే ఏమిటో చాటిచెప్పారు. స్థానిక ప్రజలు, అధికారులు, సహోద్యోగులు ఈ మానవీయ చర్యను ఘనంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో. సింగరేణి అధికారులు, ఎస్ %డ% పి సి, జమిదారులు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్, రామవుతార్, డి సుధాకర్, . రబ్బాని, మరియు ఎస్ &పి సి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు



రాజం ఎల్లో సింగం :-
సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా సుదూర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో సంగాం చేరుకొని త్రివేణి నది స్నానం ఆచరించి శ్రీ సంగమేశ్వర స్వామి వారికి టెంకాయ పాలాభిషేకలు పంచ అమృతాలతో స్వామివారికి అభిషేకం చేసి బిల్వపత్ర. పుష్పాలతో స్వామివారికి పూజలు చేసి నైవేద్యాల సమర్పించారు. అలాగే మండలంలో వంగర, మద్దువలస, అరసాడ, భాగం పేట పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో పూజలు అందుకున్నాయి...

## అన్ని మతాల వారు కుల మతాలకతీతంగా మానవత్వం చాటాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
పాల్వంచ కులమతాలకతీతంగా అన్ని మతాలవారు సమాజ సేవ చేస్తూ మానవత్వం చాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం,షేక్ ఖాసిం,పాత పాల్వంచకు చెందిన షేక్ జానీ మియా,మహమ్మద్ యూసఫ్ బాబా,మహమ్మద్ ఖాదర్ బాబు, షేక్ యాకూబ్ మియా,షేక్ రహీం, హజ్(ఉమ్రా) యాత్రకు సెప్టెంబర్ 17వ తేదీన వెళ్లి అక్టోబర్ 1వ తేదీన యాత్ర విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా కొత్వాల వారిని సన్మానించారు. సోమవారం ఒడ్డుగూడెం లోని ఖాసిం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో వారిని శాలువా బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం పరోపకారమే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,కె రామశేషం రాజు(పెద్దరాజు),చింతలచెరువు రమేష్,ఎస్ కె చాంద్ మియా, అహ్మద్ జానీ,యాకూబ్,అక్బర్,ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తన చేస్తున్న భక్తులు



రాజాం ఎల్లో సింగం :-
సంగాం గ్రామంలో దామోదర కార్తీక మాసం హరినామ సంకీర్తనలు చేస్తున్న భక్తులు మహా పుణ్యక్షేత్రం కలిగి ఉన్న సంగాం గ్రామంలో సోమవారం వేకువ జామున గ్రామ భక్తులు హరే కృష్ణ నగర సంకీర్తన సంగాం గ్రామంలో పౌర్ణమి మొదలుకొని వచ్చే పౌర్ణమి వరకు దామోదర కార్తీక మాసం చేస్తున్నారు. ఈ దామోదర కార్తీక మాసం సందర్భం గా భక్తులందరూ మూడున్నర గంటలకు లేచి వేకువ జామున స్నానాలు ఆచరిం చి ఊర్లో ఊరు చుట్టూ తిరుగుతూ హరి నామసంకీర్తన చేశారు. హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ హరే హరే ఈ కలి యుగంలో ఈ హరినామ స్మరణ తప్ప వేరే మార్గము లేదు అని ఆ గ్రామ భక్తు లు అంటున్నారు...

# తాటిపూడి రిజర్వాయర్‌లో

## ఘనంగా గొర్రిపాటి బుచ్చి అప్పారావు 113వ జయంతి వేడుకలు

**-పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా రైతులు పాలిట జీవన జ్యోతిగా ఆయన సేవలు అజరామరం**

**-ఆయన ఆశయాలను, రాజకీయ నిరతిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలి**

**-విజయనగరం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆయన సేవలు దోహదపడ్డాయ్**





తాటిపూడి/శృంగవరపుకోట:ఎల్లో సింగం

పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా, రైతుల పాలిట జీవన జ్యోతిగా, నైతిక రాజకీయాలకు ప్రాతినిధ్యం వహించిన గొర్రిపాటి బుచ్చి అప్పారావు గారి 113వ జయంతిని తాటిపూడి రిజర్వాయర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతిష్టించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి గారు మాట్లాడుతూ %-% "బుచ్చి అప్పారావు మంచి మనిషిగా, మానవతావాదిగా, ఆజాత శత్రువుగా చిరస్థాయిగా గుర్తింపు పొందిన నేత. ఆయన మనిషిగా, మానవతావాదిగా, ఆజాత శత్రువుగా చిరస్థాయిగా గుర్తింపు పొందిన నేత. ఆయన రాజకీయ జీవితం ఎంతో నీతినిష్ఠంగా సాగింది. బ్రిటిష్ వారి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, తాటిపూడి జలాశయ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన అసాధారణ ప్రజానాయకుడు ఆయన" అని కొనియాడారు.

"విజయనగరం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అజరామరం. ఆయన ఆశయాలను, ఆయన నిబద్ధతను నేటి తరాలు గుర్తుంచుకొని ముందుకు తీసుకెళ్లాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బేబినాయన, బండారు సత్యనారాయణ, లోకం మాదవి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీఆర్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు."విజయనగరం పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అజరామరం. ఆయన ఆశయాలను, ఆయన నిబద్ధతను నేటి తరాలు గుర్తుంచుకొని ముందుకు తీసుకెళ్లాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బేబినాయన, బండారు సత్యనారాయణ, లోకం మాదవి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీఆర్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బుచ్చి అప్పారావు స్ఫూర్తిదాయక జీవితాన్ని ఘనంగా స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమానికి అంకితమైన వ్యక్తిగా ఆయనను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పేర్కొన్నారు.

## దొరవారిసత్రం మండలంలో తూతూ మంత్రంగా గ్రీవెన్స్ డే

**-సమయానికి రాని అధికారులు**
**అర్జేదారుల పడిగాపులు**
**-ప్రజల వేదనలపై అధికారులు నిర్లక్ష్యం**



సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

దొరవారిసత్రం మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమం కేవలం తూతూ మంత్రంగానే మారిపోయింది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు సమయానికి హాజరుకావడం లేదు. సాధారణంగా ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి సోమవారం అధికారులు 10:42 నిమిషాలకు కూడా హాజరు కాని దుస్థితి నెలకొంది. ప్రజలు ఎప్పటి నుంచో ఫిర్యాదుదారులు, అర్జీలు సమర్పించేందుకు వేచి ఉండగా, అధికారుల గైర్హాజరు వారిని తీవ్ర ఆవేదనకు గురి చేసింది. అధికారులే సమయాన్ని పాటించకపోతే ప్రజలకు న్యాయం ఎవరు చేస్తారు అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. తాము ఇచ్చే అర్జీలకు స్పందన లేకపోవడం, సమయానికి హాజరుకాని అధికారుల వల్ల ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలో తెలియక అయోమయం చెందుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అర్జీ దారులు మాట్లాడుతూ మేము రోజువారీ కూలీలు, ఒకరోజు కూలీ వదిలి ఇక్కడికి వచ్చాం. కానీ అధికారులు రావడం లేదు. అలా అయితే మా సమస్యలు ఎవరు పరిష్కరించాలి అని వాపోయారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో శైలకుమారి, ఎంపీడీవో గోవర్ధన్, వెలుగు ఆఫీస్ నుండి మునిరాజా మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు గైర్హాజరుగా ఉండడంతో, ప్రజల సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి ఏర్పడింది. గ్రీవెన్స్ డే కార్యక్రమం గత కొంతకాలంగా ఇలా నిర్లక్ష్యంగా సాగుతుండడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కుర్చీలు మాత్రం ఖాళీగానే హాజరవుతున్నాయి. గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు ఉన్నతాధికారులు ఈ నిర్లక్ష్యాన్ని గమనించి, ప్రతి శాఖాధికారి తప్పనిసరిగా గ్రీవెన్స్ డే కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు

## కూటమి ప్రభుత్వం తోనే పలు అభివృద్ధి పనులు

**రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు**





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గంలో రోడ్ల అభి వృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బేబినాయన,బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు కలిసి సోమవారం సాయంత్రం "ఆమిటి - తెర్లాం" రోడ్డు పనులకు( బీటీ రెన్యువల్స్) శంకుస్థాప న చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ, నాబార్డు నిధులనుంచి "ఆమిటి - తెర్లాం" రోడ్డు పనులకు గాను రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలి పారు, త్వరలోనే పనులు ప్రారంభిస్తామ ని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుప ల్లి వెంకటనాయుడు,తెర్లాం మండల టీడీపీ అధ్యక్షులు మరియు సొసైటీ చై ర్మెన్ నర్సుపల్లి వెంకటేష్ ,ఆమిటి గ్రామ సర్పంచ్ కరణం నాగమణి, ఎంపీటీసీ తెర్లి రమణమ్మ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు

తిరుపతిజిల్లా సూళ్ళూరుపేట డివిజన్ ఎల్లో సింగం

సూళ్ళూరుపేట లో దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు కోటపోలూరు రోడ్డులో ఉన్న ఓ టపాసుల గోడౌన్ పై పోలీసులు ఆదివారం అర్ధరాత్రి తనిఖీలు చేసి, సుమారు రూ రెండు లక్షల యాభై రూపాయల విలువైన 85 బాక్సుల టపాసులుఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సూళ్ళూరుపేట సీఐ మురళీకృష్ణ వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మురళీ కృష్ణ మాట్లాడుతూ దీపావళి బాణసంచా తయారీదారులు,విక్రయదారులు సురక్షితమైన వాతావరణంలో విక్రయాలు జరుపుకునేలా అన్ని ప్రామాణిక భద్రతా చర్యలను చేపట్టాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు చేపడతామన్నారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో వృద్ధులు, మహిళలు బాలలతో పనులు చేయించరాదని శిక్షణ పొందిన కార్మికులను మాత్రమే నియమించుకోవాలన్నారు అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు విధిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు అనుమతించిన ప్రదేశాల్లో నిర్దేశించిన సమయాల్లో మాత్రమే బాణసంచా విక్రయాలను జరుపుకోవాలన్నారు. అక్రమంగా బాణసంచా నిల్వచేసిన తయారుచేసినా పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను సీఐ మురళీ కృష్ణ కోరారు.





# ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాదు..

# చెప్పనవి కూడా అమలు చేస్తున్నాం

-సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

-మున్సిపల్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ

- జీఎస్టీ తగ్గింపుకు మొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబే

- ఇది ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం..ఎమ్మెల్యే దగ్గుపాటి






ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా..చెప్పనివి కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు.నగరంలోనిఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఎమ్మెల్యే జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, కార్మిక శాఖ అధికారులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జిఎస్టి తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము జీఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత మొట్టమొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 8 వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వల్ల మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా మార్చారన్నారు. కేవలం 5, 18 స్లాబులు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వలన ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, వ్యవసాయ రంగ పరికరాలు భారీగా ధరలు తగ్గాయన్నారు. వైద్యరంగంలో ఇన్సూరెన్స్ పూర్తిగా జిఎస్టి నుంచి మినహాయించారని..అలాగే మందుల ధరలు కూడా తగ్గాయన్నారు. ఇది ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిసి లక్ష్మి నరసయ్య, డిప్యూటీ కమిషనర్ పావని, ఏసీఎల్ లావణ్య, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రటరీ రంగారెడ్డి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, బొమ్మినేని శివ, ఇమామ్ హుస్సేన్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుమహిళ నాయకురాలు వద్దే భవాని, రమాదేవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, గిగ్ వర్కర్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, రాపిడో, జొమాటో, సిప్లాన్, తదితర కంపెనీల సిబ్బంది వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక దృష్టి

- మౌలిక వసతుల కల్పనపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక దృష్టి

-మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు

-సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు

-త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సుజాతనగర్. ప్రజలకు కావాల్సిన కనీస మౌలికవసతుల కల్పనపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజాగా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో డాక్టర్లకు మద్దతు తెలిపిన పీహెచ్సీ వైద్య సిబ్బంది




హొళగుంద ఎల్లో సింగం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్లు చేపడుతున్న ధర్నాను హొళగుంద పీహెచ్సీ వైద్య సిబ్బందిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు తెలియజేశారు పీహెచ్ డాక్టర్లకు ఇచ్చే సర్వీస్ కోటాను 30 శాతం నుండి 10% తగ్గించారని టైం బాండ్ ప్రమోషన్ ఇవ్వాలని సంచార చికిత్స ప్రోగ్రామ్స్ అలవెన్స్ ఇవ్వాలని జాతీయ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని ట్రైబల్ అలవెన్స్ ఇవ్వాలని, న్యాయపరమైన డాక్టర్ల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల నిరసనకు మద్దతుగా నల్ల బ్యాడ్జీలతో వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## “కోర్టు విషయాలు” మరియు “పారావైజ్ వ్యాఖ్యలు” పై అధికారులకు శిక్షణా కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామా రెడ్డి ఆధ్వర్యం లో “న్యాయ సంబంధిత విషయాలు” మరియు “పారావైజ్ వ్యాఖ్యలు” అనే అంశాలపై అవగాహన కల్పించుట కొరకు సింగరేణి సంస్థలో నూతనముగా నియామకమైన మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్), జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్స్ మరియు వెల్ఫేర్ ఆఫీసర్(ట్రైనీ) ఈరోజు తేదీ: 13.10.2025, సోమవారం నాడు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిప్యూటీ లా మేనేజర్ ఎం.మల్లేష్ చే ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులలో శిక్షణా కార్యక్రమం లో డిప్యూటీ లా మేనేజర్ ఎం.మల్లేష్ కోర్టు కేసులలో సంస్థ తరపున ఏవిధముగా పారావైజ్ వ్యాఖ్యలు రూపొందించాలో మరియు కోర్టు నుండి వచ్చిన లేఖలకు ఈ విధముగా సమాధానం ఇవ్వాలి మొదలుగు అంశాలపై సంబంధించిన



అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డివై.పిఎం మైత్రేయ బంధు, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ ను పరిశీలిన

రాజాం ఎల్లో సింగం :-



వంగర మండలం శ్రీహరిపురం గ్రామ పంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణను డిప్యూటీ ఎంపీడీవోరామారావు సోమ వారం పరిశీలించారు. మహిళల కు తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని ప్రతి ఒక్కరూ మరుగుదొ డ్లను వాడాలని ఆయన మహిళలకు సూచించారు. చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్త లను వేరుచేసి చెత్త సంపద తయారీకి తర లించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చూడాలని ప్రతి ఒక్కరూ వేడి నీళ్లు కాచుకొని త్రాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిర పాల్గొన్నారు...

# గ్రామంలోని త్రాగునీటి సమస్య లేకుండా చూడండి

## ఆలూరు ఎమ్మెల్యే భూసేని విరుపాక్షి

### తాగునీటి సంప్ నూతన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

హొళగుంద, ఎల్లో సింగం న్యూస్

మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వెనుక భాగంలో తాగునీటి సంప్ నూతన నిర్మాణానికి సోమవారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి భూమి పూజ చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజలకు తాగునీటి సమస్యను తలెత్తకుండా గ్రామ ప్రజలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.19 లక్షల రూపాయలు జెడ్పి నిధులతో తాగునీటి నూతన సంప్





నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు గ్రామంలోని ఈ తాగునీటి సంప్ నిర్మాణంతో గ్రామంలోని నీటి ఎద్దడి ఉండదని పార్టీలకతీతంగా అందరూ సహకరించి సంప్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.అదేవిధంగా హొళగుంద – ఢణపురం రోడ్డు మండల వాసులతో పాటు మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు తీవ్ర సమస్యగా మారిందని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు త్వరితగతిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీఉల్లా,జడ్పీటీసీ, ఎం పి పి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి,వైస్ ఎంపీపీ లు,ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,కో కన్వీనర్ లక్ష్మన్న, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి రెండు సంవత్సరాలు పంచాయతీ సర్పంచులు లేరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ మండలం పంచాయతీల్లో అభివృద్ధి ఎందుకు ఉండట్లేదు. ఉన్న నాయకులకు ఎందుకు పట్టట్లేదు. ఒక సిసి రోడ్లు వేస్తేనే అభివృద్ధి అంటే ఎలా? మరి ఈ నిధులన్నీ ఎక్కడికి పోతున్నట్టు? మరి ఎక్కడైనా ఒక బడి డెవలప్ అయినట్టు ఎక్కడైనా ఉందా? కనీసం వీధికి లైట్లే సరిగ్గా వెలగడం లేదు. మరి వ్యాపార అభివృద్ధికి ఏమన్నా డెవలప్ చేశారా అది లేదు. దీని గురించి ఎవరూ ఎందుకు మాట్లాడరు? ఆర్.టి.ఐ చట్టం అనేది ఒకటి ఉంది కదా పంచాయతీరాజ్ చట్టం వీటి గురించి నిధుల గురించి ఎవరికైనా మాట్లాడే హక్కు ఉంటుంది. అడిగే హక్కు ఉంటుంది . ఈ రెండు సంవత్సరాల్లో అభివృద్ధి ఎంత.



అయినదో. అందరికీ కనిపిస్తూనే ఉంది. దాదాపుగా సంవత్సరం నుండి సెక్రటరీ కి డ్రైనేజ్ గురించి చాలాసార్లు ఫోన్ విన్నవించుకోవడం జరిగింది కానీ ఎక్కడ వచ్చి చూడడం గాని. ఆ విషయాన్ని గురించి పట్టించుకోవడం కానీ లేదు. ఫోన్ చేసినా రెండు మూడు సార్లు రోడ్డు శాంక్షన్ అయినది చేస్తాము అని చెప్పడం సంవత్సరం నుంచి జరుగుతుంది. మరి సంవత్సరం నుంచి వచ్చిన నిధులు ఏమైపోయినట్టు? ఈ రెండు సంవత్సరాల్లో చంద్రుగొండలో సిసి రోడ్లు చాలానే వేశారు. అవి చేసినప్పుడు మరి ఈ రోడ్డు గురించి ఎందుకు పట్టట్లేదు. డ్రైనేజీ వ్యవస్థ మరీ అస్తవ్యస్తంగా ఉంది

# మన వార్డు మన బాధ్యత

హొళగుంద ఎల్లో సింగం

హొళగుంద మండలం ఎస్ డి పి ఐ పార్టీ కార్యాలయం లో మన వార్డు మన బాధ్యత కార్యక్రమం ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు హమీద్ అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మన వార్డు మన బాద్యత అనే నినాదంతో ఇంటింటా సంక్షేమ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా హొళగుంద మండలం లో ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారుఈ సందర్భంగా సోమవారం ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మన వార్డు మన బాధ్యత కార్యక్రమంతో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదాప్రజా సమస్యలు ఏవైనా ఉన్నాయా తెలుసుకొని ప్రజా సమస్యలు తీర్చడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక సైనికుల్లాగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు మహాత్మా గాంధీ ఒక మాట చెప్పేవారని సమాజంలో మనం ఏదైతే మార్పును మనం కోరుకుంటున్నాము ఆ మార్పు ముందు మనలో నుండి రావాలని మన గ్రామము మన దేశ అభివృద్ధి అన్నారు మనమందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ప్రతి భారతీయుడా పౌరుడిపై



ఉందని వారు తెలిపారు తెలిపారు ఎస్ డి పి ఐ పార్టీ చేపట్టిన మన వార్డు మన బాధ్యత కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజలలోకి వెళ్లి ప్రజా సమస్యల కోసం ప్రజాభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉంది అని తెలిపారు
ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ కార్యదర్శి హఫీజ్ కార్యవర్గ సభ్యులు మరియు బ్రాంచ్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్కూల్ విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

సీతంపేట అక్టోబర్ 13(ఎల్లో సింగం)

సీతంపేట మండలం గడిగుజ్జి గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆరిక సుందరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాణ్యత కలిగిన విద్యా బోధన సామగ్రి అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన సామగ్రి నిఅందించడం వల్ల విద్యార్థులు చదువు సులభంగా ఉంటుందని అధిక సంఖ్యలో పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేరుతారు అని



తెలిపారు.

# ఒక అవగాహన - అనేక ప్రాణాలకు రక్షణ!






సి.పి.ఆర్ పై ప్రతి పౌరునికి అవగాహన అవసరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. అక్టోబర్ 13 నుండి 17వ తేదీ వరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో సి.పి.ఆర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా వాయల్పాడు మండలం చింతపర్తి పీ.హెచ్.సి పరిధిలోని విటలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, "సి.పి.ఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిససిటేషన్, అంటే హృదయ–శ్వాస పునరుద్ధరణ ప్రక్రియ. ఇది గుండె ఆగినప్పుడు లేదా శ్వాస ఆగినప్పుడు అందించే అత్యవసర ప్రథమ చికిత్స. సి.పి.ఆర్ వలన మెదడు, ఇతర ముఖ్య అవయవాలకు రక్త ప్రసరణ కొనసాగి, ప్రాణాలు కాపాడే అవకాశాలు పెరుగుతాయి" అని వివరించారు.గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్ అత్యంత కీలకమని, ఇది ఛాతీపై కుదింపులు ఇవ్వడం, అవసరమైతే నోటితో నోటికి శ్వాసనివ్వడం వంటి చర్యల ద్వారా చేస్తారని తెలిపారు. స్పృహ కోల్పోయిన వ్యక్తిని ముందుగా సురక్షిత ప్రదేశానికి తరలించి, మెల్లగా వెనక్కి పడుకోబెట్టి '%ఖీ.ూ.ా.ు%' పద్ధతిని పాటించాలని తెలిపారు. ఇందులో %ఖీ –% ముఖం వంకరగా ఉందా చూసుకోవడం, చేతులు పైకి లేపగలుగుతున్నాడా పరిశీలించడం, స్పష్టంగా మాట్లాడగలుగుతున్నాడా గమనించడం, వెంటనే ట్రీట్మెంట్ ప్రారంభించి 108కి సమాచారం ఇవ్వడం ఉన్నాయి. బాధితుడు స్పృహలో లేకపోతే, వెంటనే సి.పి.ఆర్ ప్రారంభించాలి. నిమిషానికి 100–120 సార్లు ఛాతీ కుదింపులు చేయాలి. ఇది వ్యక్తి ఊపిరి తిరిగి వచ్చేదాకా లేదా వైద్య సహాయం వచ్చేంతవరకూ కొనసాగించాలి.
అత్యవసర పరిస్థితుల్లో సమీప ఆరోగ్య కేంద్రానికి 108 ద్వారా తరలించాలి. అక్కడ ఈసిజి పరీక్షలు, అవసరమైతే తెనెక్ట్ ప్లస్ 40 ఇంజెక్షన్ వంటివి ఉచితంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఇంజెక్షన్ వల్ల గుండెపోటును ఎదుర్కొంటున్న వ్యక్తిని ప్రాణాపాయం నుండి కాపాడే అవకాశం ఉందని అన్నారు. అనంతరం సి.పి.ఆర్ ఎలా చేయాలో లైవ్ డెమో ద్వారా చూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీతో పాటు, సి.హెచ్.ఓ/ఎమ్.ఎల్.హెచ్.పి రెడ్డెమ్మ, ఏ.ఎన్.ఎమ్ లు అరుణ, నగరత్న, ఆశా కార్యకర్త శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ  భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఈ నెల 16న కర్నూల్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి పర్యటనలో భాగంగా జరగనున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు నేడు పరిశీలించారు. ముందుగా కర్నూలు నగరంలో మంత్రుల ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభకు తరలివచ్చే ప్రజలకు భోజన వసతి, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు.





అనంతరం నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభను ఉమ్మడి కర్నూలు జిల్లా నందు నిర్వహిస్తోందని రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పిలుపునిచ్చారు.

# రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని

## కొత్తగూడెం ఏరియా జి.ఎం ను కోరిన !.. కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

రామవరం కమ్యూనిటీ హాల్ నందు ఆధునీకరణ పనులు శుభకార్యాలకు అనుగుణంగా నిర్మించడం జరిగింది,కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉందని ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్  శాలెం రాజును కలిసి కమ్యూనిటీ హాల్ సమస్యలపై మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా రామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ ఏర్పాటు చేయాలని అలాగే కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలం కేటాయించి చుట్టూ గోడలు కట్టడం జరిగింది, కానీ ఎగుడుదిగుడు బాగా ఉంది, లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయించగలరు, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున బౌండరీ చుట్టూ వాల్ పై సోలార్ మేష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది,వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది, ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు



జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్  మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్ లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్ చేయించాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని సవినియంగా కోరడమైనదిలి

# సూపర్ జీఎస్టీఅవగాహనకార్యక్రమం




సీతంపేట అక్టోబర్ 13(ఎల్లోసింగం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్  క్యాంపెయిన్ కార్యక్రమం జనసేన ఆధ్వర్యంలో సోమవారం పాలకొండనియోజకవర్గంకేంద్రంలోనిర్వహించారు.ఈసందర్భంగా  ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ  సూపర్ సేవింగ్ కార్యక్రమం ప్రతి గ్రామ సచివాలయంపరిధిలో నిర్వహించి ప్రజలకు అవగాహన చేయాలనికోరారు. జనసేనపార్టీ మండల నాయకులుగ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, వివిధ స్థాయిలో ఉన్న నాయకులు కార్యక్రమం పాల్గొన్ని విజయవంతంచేయాలనిపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సీనియర్ గిరిజన నాయకులు మండంగి యోగేష్  పాలకొండ పట్టణ నాయకులు మాదాసి సంతోష్ , పాలకొండ జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుని సమక్షంలోనే సమస్యకు పరిష్కారం....

## లబ్ధిదారునికి టచ్ ఫోన్ పంపిణీ

### జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందరి సమస్యలకు జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి అర్జీ దారుని సమ క్షంలోనే పరిష్కరిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం చినభోగిలికి చెందిన చుక్కా గణేష్ దివ్యాంగుడైన తనకు టచ్ ఫోన్ మంజూరు చేయాలని కోరాడు. తక్షణమే కలెక్టర్ స్పందిస్తూ జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ప్రతినిధిని కలెక్టర్ ఆదేశిస్తూ టచ్ ఫోన్ లబ్ధిదారుడికి కలెక్టర్ పంపిణీ చేశారు. అర్జీ ఇచ్చిన వెంటనే తన సమస్య తీర డం వల్ల అర్జీదారుడు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రత్యే క ఉప కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి, ఇతర జల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా శివ దీక్షలు స్వీకరణ ....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణ పరిధిలో గల పూల్ బాగ్ కాలనీలో సోమవారం ఉదయం వందలాదిమంది శివ భక్తులు శివ దీక్షల ను స్వీకరించారు. సాలూరు చెందిన రమణమూర్తి గురుస్వామి శివ దీక్షో శివ దీక్షాదారులకు మాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఉదయం పార్వతీ పర మేశ్వరులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వ హించి దీక్ష దారులంతా శివ దీక్షను స్వీక రిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పూల్ బాగ్ కాలనీ శివ సన్నిధానం గురుస్వాములు కర్రోతు రాముల అప్పన్న, గురుస్వామి మున్సిపల్ కౌన్సిలర్ బొత్స అప్పారావు ( అప్పులు స్వామి) గురుస్వాములు పాల్గొన్నారు. అనంతరం సోమవారం రాత్రి ఘనంగా శివ భజనలు నిర్వహిం చారు...

# శ్రీ కామాక్ష్యంబా సమేత శ్రీపరాశరేశ్వరస్వామి దేవస్థానము నూతన ధర్మకర్తల మండలి

## ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతి రూరల్ మండలం యోగిమల్లవరం దేవస్థానం నూతన పాలకవర్గం బాధ్యతలు చేపడుతున్న చైర్మన్ మోటుపల్లి నీలకంఠం మరియు వైస్ చైర్మన్ పి.సురేష్ లు డాలర్స్ దివాకర్ రెడ్డి  ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ యోగి మల్లవరం దేవస్థానం చాలా పురాతనమైనది,ప్రతి రోజు వందలమంది భక్తులు దర్శనానికి విచ్చేస్తారు.ముఖ్యంగా మహాశివరాత్రి రోజున వేలాది మంది భక్తులు దర్శనం చేసుకుంటారు. నూతన పాలకవర్గం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు, వసతులు కల్పించడం చైర్మన్ మరియు సభ్యుల బాధ్యత అని తెలియజేశారు.తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించిన నూతన ధర్మకర్తల మండలి సభ్యులు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెదేపా



అధ్యక్షుడు సి ఆర్ రాజన్ , చిత్తూరు డి సి బి సి చైర్మన్ ఆమాస రాజశేఖర్ రెడ్డి, పలువురు ఎన్డీయే కూటమి  నాయకులు,స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# 2.50 కోట్లు విలువగల 499 కేజీల గంజాయి పట్టివేత

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. సుజాతనగర్ మండలం. 13,10,2025 ఉదయం మహారాష్ట్ర మరియు కర్ణాటక చెందిన ఇద్దరు వ్యక్తులు లారీ కంటైనర్లో ప్రభుత్వ నిషేదిత గంజాయిని భద్రాచలం నుండి కొత్తగూడెం ఖమ్మం మీదుగా రాజస్థాన్లోని జైపూర్ కి అక్షమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సి సి డి పోలీసులు మరియు సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో కలిసి సంయుక్తంగా సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామంలో ఉన్న అన్న పూర్ణ బేకరీ వద్ద వాహన తనిఖీలు చేపట్టగా KA3BA6754 అను నంబరు గల ఒక అశోక్ లేలాండ్ లారీ కంటైనర్ కొత్తగూడ నుండి ఖమ్మం వైపుగా వస్తుండగా పోలీస్ వాడు ఈ రోజు ఉదయం సుమారుగా 8.00 గంటల సమయంలో అట్టి కంటైనర్ లారీని ఆపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమైనది. అనంతరం కంటైనర్ ను తనిఖీ చేయగా అందులో 56 ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగినది. 36 ప్యాకెట్లలో సుమారుగా 2,50,00,000/- రూపాయల విలువ గట 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడమైనది. పట్టుబడిన ఈ ఇద్దరు నిందితులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన మరియు కొనుగోలు చేసిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరిగినది.

**అరెస్ట్ చేసిన ముద్దాయిల వివరములు:**

A-1). జరదేశ్ దయారాం పాటిల్, తండ్రి పేరు: దయారాం పాటిల్ (లేట్) వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: దూలే రోడ్, పున్నీ పెట్రోల్






పంపి వద్ద, మాధవ్ నగర్, బాళిస్తావ్, జల్గావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, (గంజాయిని రవాణా చేయడంలో సహకరిస్తున్న వ్యక్తి)

A-2), సంజు కుమార్ ఏజ ఏ సంజీవ్ తండ్రి పేరు: శామన్న ఏ శామారావు, వయస్సు: 49 సంవత్సరాలు, నివాసం : %ఎ.చీశీ.ూ%-13, పాత కెనరా బ్యాంక్ సమీపంలో, కుష్నూర్ దావా గ్రామం, కమలానగర్ తాలూకా, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, పిన్ కోడ్: ( కంటైనర్ లారీ ఓనర్ మరియు డ్రైవర్ )

**పతారిలో ఉన్న ముద్దాయిల వివరములు:**

A-3). అమిత్ రోహిదాస్ పాటిల్ 3/0 రోహిదాస్ R/Oమాలిగావ్ రోడ్, చాళిస్తావ్, జిల్లావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం (గంజాయిని కొనుగోలు చేసే రవాణాచేయిస్తున్న వ్యక్తి)

A-4), వారి R/O జైపూర్,ఒడిస్సా రాష్ట్రం (గంజుయిని అమ్మిన వ్యక్తి)

**విచారణలో తెలిసిన విషయాలు:**

A-1) జగదేశ్ దయారాం పాటిల్ మరియు A-1) అమిత్ రోహిదాస్ పోటిల్ RDOమార్గాన్ రోడ్, చాలిస్గావ్, జిల్లావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, కలిసి ఒడిస్సా లోని జైపూర్ కు చెందిన .A -4) వారి వద్ద ఆంధ్రప్రదేశ్ నెల్లిపాక దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో ప్రభుత్వ నిషేదిత గంజాయిని కొనుగోలు చేసి అట్టి గంజాయిని కర్ణాటకకు చెందిన A-2) సంజు కుమార్ సంజు సెంటివ్ కు చెందిన కంబైనర్ లారీలో లోడ్ చేసుకొని రాజస్థాన్లోని జైపూర్ కు A-1) జగదీశ్ దయారాం పాటిల్A -2) సంజు కుమార్ సంజు సంజీవ్ లు తరలిస్తుండగా లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులు %ూ%-1) జగదీశ్ దయారాం పాటిల్ మరియు A-2) సంజు కుమార్ ఏ సంజు ఏ సంజీన్ లను పట్టుకుని ఆ కంటైనర్ లో ఉన్న 96 ఎండు గంజాయి పాకెట్స్ లను, రెండు శ్రీ పాడి మొబైల్ ఫోన్స్ను, గంజాయి తరలించుటకు ఉపయోగించిన కంటైనర్ లారీని స్వాదీనం చేసుకొని అట్టి ఇద్దరు వ్యక్తులను ఆడుపులోకి తీసుకోవడం జరిగింది. కంటైనర్ ఓనర్ మరియు డ్రైవరు అయిన A-2) సంజు కుమార్ ఇట్టి పట్టుబడిన గంజాయిని రవాణా చేయుటకు గాను A-3) అమిత్ రోహిదాస్ పాటిల్ తో 4.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని 1.5 లక్షలను అడ్వాన్స్ గా తీసుకున్నాడు. A-1) బగదీశ్ దయారాం పాటిల్ ఆది విధంగా 3) అమిత్ రోహిదాస్ పాటిల్ తో గంజాయిని కొని రవాణా చేయుటకు సహకరించడానికి %=ం%.50,000 గాను ఒప్పందం చేసుకున్నాడు.

ఇదే విధంగా గతంలో 2024 ఏప్రిల్ నెలలో %ూ%-1) జగదీష్ దయారామ్ పాటిల్ మరొక ఇద్దరు వ్యక్తులతో కలిసి కారులో 6 కేజీల గంజాయి తీసుకొని వెళు తుండగా పాడేరు పోలీస్ వారు పట్టుకొని అరెస్ట్ చేసారు. 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో A-2) సంజు కుమార్ సంజు ఏ సంజీవ్, ఇద్దరు వ్యక్తులతో కలిసి గంజాయి రవాణా చేస్తుండగా బీదర్ జిల్లా ఔంద్ పోలీసు వాళ్ళు పట్టుకుని గంజాయి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసారు. ఈ విదంగా పట్టుబడిన వ్యక్తులకు చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నారు. గంజుయి కొని రాజస్తాన్ లోని ఈ విదంగా పట్టుబడిన వ్యక్తులకు చాలా కాలం నుండి గంజాయి బిజినెస్ చేస్తున్నారు. గంజుయి కొని రాజస్తాన్ లోని జైపూర్ కు రవాణ చేసిస్తున్న మహారాష్ట్ర కు చెందినA -3) అమిత్ రోహిదాస్ పాటిల్ మరియు గంజాయి ని అమ్మిన ఓడిస్సా కు చెందిన A-4) హరి పరారీలో ఉన్నారు.

**స్వాదీనం చేసుకున్న సొత్తు వివరములు:**

96 ప్యాకెట్లలో సుమారుగా 2,50,00,000/- రూపాయల విలువ గల 499 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని KA38A6754 అను నెంబరు గల అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ మరియు రెండు సెల్ఫోన్లను స్వాదీనం చేసుకోవడమైనది.ఇట్టి గంజాయిని మరియు నేరస్తులను పట్టుకోవడంలో సహకరించిన సిసిఎస్ సిఐ రమాకాంత్ ని, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు వారి సిబ్బందిని,సుజాతనగర్ ఎస్సై రమాదేవి ని వారి సిబ్బందిని మరియు ఈ కేసు విచారణాధికారి సిఐ ఆర్. వెంకటేశ్వర్లు ని, వారి సిబ్బందిని కేసు పర్యవేక్షణ అధికారి కొత్తగుడెం డి.ఎస్.పి రెహమాన్ నీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

---

# స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్టీ 2.0 దోహదం

- **జీఎస్టీ సంస్కరణలతో ఎంఎస్ఎంఈల్లో నూతనుత్తేజం**
- **డబుల్ ఇంజిన్ సర్కారుతో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి**
- **గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

విజయవాడ,ఎల్లో సింగం

గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జీఎస్టీ 2.0 సంస్కరణలు చోదక శక్తిగా నిలుస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.సోమవారం నగరంలోని పున్నమిఘాట్ వద్ద ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ తదితరులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందుతోందని.. జీఎస్టీ సంస్కరణలతో వాణిజ్య, వ్యాపార రంగాలు అభివృద్ధి దిశగా పయనిస్తాయన్నారు. జిల్లాలో 67 శాతం వాటా కలిగిన సేవారంగం మరింత అభివృద్ధికి ఈ జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయన్నారు. నగర ప్రజలు ఈ ఫెస్టివల్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజువారీగా మనం ఉపయోగించే అనేక వస్తువులపై జీఎస్టీ బాగా తగ్గిందని.. జీఎస్టీ తగ్గుదలతో జరుగుతున్న ఆదా ను పండగలా జరుపుకుంటున్నామని, రాష్ట్రంలో దాదాపు 50 వేల సమావేశాల ద్వారా ప్రజలకు పెద్దఎత్తున జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

**ప్రత్యేక ఆఫర్లు, లక్కీడ్రాలతో షాపింగ్ ఫెస్టివల్: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే క్రమంలో సోమవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు జరిగే గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్కు ప్రజలు వచ్చి.. ఎంచక్కా షాపింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్లో రోజువారీ లక్కీడ్రాలతో పాటు మెగా డ్రా తీయడం జరుగుతుందని.. వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయన్నారు. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు. సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని.. స్థూల విలువ జోడింపు (జీవీఏ), తలసరి ఆదాయం పెరుగుదలకు ఈ సంస్కరణలు దోహదం చేస్తాయన్నారు. జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సబ్బులు, టూత్పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. ఈ



ప్రయోజనాలను ప్రజలకు వివరించే క్రమంలో ఈ షాపింగ్ ఫెస్టివల్ను ఏర్పాటుచేశామని.. ఈ ఫెస్ట్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫుడ్ స్టాళ్లు, ఫన్ గేమ్స్ వంటివి ఉంటాయని వివరించారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్ను విజయవంతం చేయాలని కోరారు.గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ఈ నెల 19వ తేదీ వరకు జరగనుండగా.. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సబ్బులు, టూత్పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించే క్రమంలో ఈ షాపింగ్ ఫెస్టివల్ను ఏర్పాటుచేశామని.. ఈ ఫెస్ట్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫుడ్ స్టాళ్లు, ఫన్ గేమ్స్ వంటివి ఉంటాయని వివరించారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్ను విజయవంతం చేయాలని కోరారు.గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ ఈ నెల 19వ తేదీ వరకు జరగనుండగా..ఫెస్టివల్లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో పాటు కార్లు, బైకులు తదితర వాహనాల స్టాళ్లు, స్థానిక హస్తకళాకారులు, లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుచేసిన స్టాళ్లను అతిథులు సందర్శించారు. షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు, డీఈవో యూవీ సుబ్బారావు, ఎల్డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## లబ్ధిదారులకు రూ.16 లక్షల 10 వేల రూపాయల చెక్కుల పంపిణీ



బుట్టాయిగూడెం/బర్రింకలపాడుఅక్టోబర్ 13 (ఎల్లో సింగం బ్యూరో):
పోలవరం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల లబ్ధిదారులకు సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మొత్తం ?16,10,000 విలువైన చెక్కులను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వయంగా అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఇప్పటికే వందలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై పూర్తి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతోందని, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎవ్వరూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో సీఎం సహాయనిధి పథకం అమలు అవుతోందన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఆనందం మాకు ప్రేరణగా మారుతోందని,. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోంది. పోలవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయబడుతున్నాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో పోలవరం మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఉద్యోగులకు పదోన్నతుల కల్పనపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తులు ప్రారంభించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసి, జీవో ను సైతం జారీ చేసింది.ఇక ఈ కమిటీలో పది మంది మంత్రులు పని చేయను న్నారు. జీవోఎంలో సభ్యుడిగా పవన్ కల్యాణ్ కు ప్రభుత్వం బాధ్యతలు అప్ప గించింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదోన్నతులపై ఈ కమిటీ శరవేగంగా అధ్యయనం చేయనుంది. త్వరలోనే కార్యచరణను మొదలుపెట్టనుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదికపైనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు దక్కనున్నా యి...

# సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా

## కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం




విజయవాడ/ ఎల్లో సింగం:
ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ సోమవారం ఉదయం 8.45 నిమిషాలకు ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు గా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

# సింగరేణి కార్మిక కుటుంబాలను కోతుల బెడద నుండి రక్షించండి.

## పూల. రవీందర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం ఏరియాలో రోజురోజుకు కార్మిక కుటుంబాలపై కోతుల దాడులు ఎక్కువవుతున్న క్రమంలో కోతుల దాడి నుండి రక్షించాలని స్థానిక నాయకులు మందుల. జయరాజు ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెం రాజు ని కలిసి మెమొరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మిక కుటుంబాల పిల్లలు మరియు మహిళలపై కోతులు పైశాచికంగా దాడులు చేసి గాయపరుస్తున్నాయని దీనివలన కార్మికులు డ్యూటీలకు వెళ్లిన సమయంలో ఇంట్లో వారి కుటుంబ సభ్యులకు భద్రత లేని కారణంగా డ్యూటీలు చేస్తున్న కార్మికులు సైతం వారి డ్యూటీలు సరిగా చేయలేరని, వారు డ్యూటీలో ఉన్నా కూడా ఇంట్లో వాళ్లపై కోతులు దాడి చేస్తాయేమో అని భయంతో డ్యూటీలు చేస్తున్నారని, వారి మనసును పనిమీద నిమగ్నం చేయలేరని తద్వారా సింగరేణి సంస్థకు కూడా నష్టం జరిగే అవకాశం ఉన్నది కావున తక్షణమే స్పందించి కార్మిక కుటుంబాలకు కోతుల బెడద నుండి దాడుల నుండి రక్షణ కల్పించే చర్యలలో భాగంగా కోతులను వెంటనే పట్టించి వాటిని ఊరికి దూరంగా అడవులలో వదిలేయాలని సింగరేణి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మందుల. జయరాజు, గుత్తుల.దుర్గాప్రసాద్ భూక్య. రవి, మారేపల్లి. వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం.చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం...చంద్రుగొండ మండలం అబ్బుగూడెం బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి%-%2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు.ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి.తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు.అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి , విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.




విజయనగరం ఎల్లో సింగం న్యూస్
విజయనగరం పట్టణంలో గల ప్రభుత్వ ఐ. టి. ఐ. కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకలో పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేసిన విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు . అనంతరం ఆద్విక్ ఫౌండేషన్ వారు సి.ఎస్.ఆర్. నిధులు కింద మంజూరు చేసిన సుమారు 7 లక్షలు విలువగల సోలార్ లేబ్ ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించడం జరిగింది.

# కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడిగా గెంబలి ఎన్నిక



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి కళింగ వైశ్య సంఘం ఎన్నికల్లో పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీని వాసరావు ఎన్నికయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బ్యాలెట్ పద్ధతిలో జరిగింది. ఈ ఎన్నికల్లో నలు గురు అభ్యర్థులు పోటీపడగా గెంబలి శ్రీనివాసరావు గెలుపొందారు. ఉపాధ్య క్షుడిగా బరాటం. గిరి, కార్యదర్శిగా కె.నా నిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గా న్ని సంఘ సభ్యులు,పట్టణ వర్తకులు అభినందించారు. ఎన్నికల అధికారిగా కింతలి బంగార్రాజు వ్యవహరించారు. ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులతో వ్యాపారస్థులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in